# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

క్రైస్తవ మాసపత్రిక

రండి! పరిశీలించండి!! మేలుపొందుడి!!!

"నిత్యజీవము కొరకైన దేవుని సంకల్పము"

# క్రీస్తు సువార్త సందేశములు

**1987** ఫిబ్రవరి **18** నుండి **22** వరకు సా॥ **7** గం॥లకు

వేంకటేశ్వర ఆనం కళాకేంద్రం, రాజమండ్రి లో

| ప్రసంగీకులు | అంశములు |
|---|---|
| 1. M. సత్యానందం (రాజమండ్రి) | నిత్యజీవము |
| 2. B. జాషువా (ఏలూరు) | జీవరహిత జీవితము |
| 3. B. జీవన్ (విజయవాడ) | జీవమైన క్రీస్తు |
| 4. D. ఆశీర్వాదం (నెల్లూరు) | సమృద్ధియైన జీవము |
| 5. వేన్ డేవిస్ (అమెరికా) | జీవపు స్వాస్థ్యము |

క్రీస్తు సంఘముల తరపున ఆహ్వానించువారు:

M. సత్యానందం
క్రీస్తు సంఘం,
దానవాయిపేట, బై పాస్ రోడ్
రాజమండ్రి - 3.

★ ప్రసంగం అనంతరం ఫిల్మ్ చూపబడును ★

# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

**P.O. Box 80, KAKINADA, A.P. 533 001**

Editor : C. CHOATE | Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

…చిక 7 | ఫిబ్రవరి 1987 | సంపుటి 7


## సంపాదకీయము

### ప్రభురాత్రి భోజనములో పాలు పొందుటకు ముందు తన్ను తాను పరీక్షించుకొనుట

*(Examining Self Before Partaking The Lord's Supper)*

పశ్చిమ ఆఫ్రికాలో ఐవరీకోస్ట్‌లో మిషనెరీగా పనిచేయుచున్న …0. బాబ్ ప్రేటర్ గారితో సంభాషిస్తున్న సమయంలో ఆయన …కొక సంగతి చెప్పారు. ప్రభురాత్రి భోజనంలో పాలు పొందుటకు …ందు ప్రతివాడు తన్ను తాను పరీక్షించుకోవాలని మేము హెచ్చ…స్తామని ఆయన చెప్పారు. పౌలు 1 కొరింథి 11:26-29లో చెప్పిన …టలపై వారి హెచ్చరిక ఆధారపడి యున్నదని ఆయన చెప్పారు: …రు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల …భువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు. కాబట్టి …వడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక …యన పాత్రలోనిది త్రాగునో వాడు ప్రభువు యొక్క శరీరమును

గూర్చియు, రక్తమును గూర్చియు అపరాధి యగును. కాబట్టి ప్ర మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను; ఆలాగు చేసి రొట్టెను తిని ఆ పాత్రలోనిది త్రాగవలెను".

సంఘ సభ్యులు తమ పాపములను గూర్చి మారు మనస్సు పొందుటకు, తమ తప్పిదముల నొప్పుకొనుటకు, సంఘము యొక్క ప్రార్థనల నడుగుటకు తరుణం ఇయ్యకుండా, ఈ లేఖనములను చ విన వెంటనే రొట్టె, ద్రాక్షారసముల నెందుకు పంపిణీ చేయాల Bro. పీటర్ గారు అడిగారు. అపరాధములలో యున్నవా మారుమనస్సు పొందునట్లు ప్రభువుయొక్క ఆహ్వానాన్ని అందించు కిది సరియైన సమయం అని, మారుమనస్సు పొంది ప్రభురాత్రి భో నంలో పాలు పొందుటకు తమ్మును తాము సిద్ధపరచుకొనుటకు యైన సమయం అని ఆయన అన్నారు. ఈ పద్ధతి ననుసరించుట వ అనేకులు మారుమనస్సు పొంది ప్రభువు మార్గమునకు తిరిగి వచ్చు తాను చూచానని ఆయన అన్నారు.

దీనినంతటిని ఆలోచించగా Bro. పీటర్ గారు చెప్పిన సంగ లతో ఏకీభవించకుండా యుండలేకపోవుచున్నాను. మనము సా రణంగా ప్రభురాత్రి భోజనంలో పాలు పొందేటప్పుడు ఒకడు తన తాను పరీక్షించుకొనునట్లు మనం సమయం ఇచ్చుటలేదు. ఒక సహ దరుడు రొట్టెకొరకు కృతజ్ఞత చెల్లించిన వెంటనే అది పంపిణీ చే బడుచున్నది. ఆ తరువాత గిన్నెకొరకు, అంటే ద్రాక్షారసముకొ కూడ అల్లే చేయబడ్తాది. ప్రభురాత్రి భోజనమును గూర్చి ఎరు వారు యిది చూచి ఏమనుకొంటారో నాకు తెలీదు. సంఘార నలకు క్రొత్త వారు వచ్చేది అరుదు, గనుక హాజరయిన ప్రతివా ప్రభురాత్రి భోజనమును గూర్చి ఎరిగి యున్నారని మనం కొంటాము.

ఒకడు తన్ను తాను పరీక్షించుకొనడం అట్లుంచి, జరుగుచున్న దానిని గ్రహించుకొనేలాగున ఆరాధనలో ఒకనికి రొట్టె ద్రాక్షా రసములు అందించబడుచున్నవి. అందువలన సభ్యులు తమ్మును తాము పరీక్షించుకొనునట్లు మనం సరిపడినంత సమయం ఇయ్యము గనుక, లేదా తమ తప్పిదముల నొప్పుకొని దేవుని ఎదుటను సంఘము ఎదుటను తమ జీవితములను సరిజేసుకొనునట్లు సరిపడినంత సమయము ఇయ్యము గనుక, అనేకులు అయోగ్యముగా రొట్టె ద్రాక్షారసము లో శిక్షా విధి కలుగునట్లు పాలు పొందుచు యుంటారు. ఈ ఘడియ రాకముందే వారు ఈ పనిని చేసియుంటారని వాదించ వచ్చును. అయితే కొందరు చేయవలసిన రీతిగా చేయరనేది మనం ఎరిగిన సంగతే. అయితే ప్రభురాత్రి భోజనానికి ముందు సభ్యులను హెచ్చరించినట్లయితే వారు తమ జీవితాలను పరీక్షించుకొని సరిదిద్దుకొనే అవకాశం అదికావచ్చును.

ప్రభురాత్రి భోజనం ఇలా చేయాలనే ఆజ్ఞ ఎక్కడా లేదు. అయినను ఈ పద్ధతిని ఖండించే ఆజ్ఞ కూడా ఎక్కడా లేదు. ప్రభురాత్రి భోజనంలో పాలు పొందేవారి ఆత్మలకు శ్రేయస్కరమైన పద్ధతియే శ్రేష్ఠమైన పద్ధతి.

---

## క్రీస్తు సువార్త
## *(The Gospel of Christ)*

నూతన నిబంధనలో క్రీస్తు సువార్తను మనము అనేకమార్లు చదివితిమి. దానిని గూర్చి ఇతరులు మాట్లాడుట వింటిమి. అనేక విధములుగ తరచు మనము దానిని పేర్కొనుచుంటిమి. కాని సువార్త యనగా నేమి? క్రీస్తు సువార్త యనగా నేమి? మనము దీని జవాబు నకు లేఖనములను పరికించెదము: "ఎందుకనగా, ప్రభువు నామమును

బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును. వారు విశ్వసింప వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించెదరు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందు విషయమై—ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి—అని వ్రాయబడి యున్నది." (రోమా 10:13-15). అలాగైన ప్రాథమికముగా సువార్త యను పదమునకు యర్థము మంచివార్త రక్షణ, సత్యవాక్యము, వాగ్దానము, నిరీక్షణలను గూర్చిన సంతోషకరమైన వర్తమానము. ఈ సువార్త మిగతా అన్ని మంచి వార్తలకు వేరుగా యుండి క్రీస్తు సువార్తకు మాత్రమే నిర్ణీతమైనది.

యేసుక్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుత్థానముపై ఆధారపడి యున్నదీ మంచి వర్తమానము. అపొస్తలుడైన పౌలు కొరింథీయులకు ఈ విధముగ వ్రాసెను: "మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను; మీరు దానిని అంగీకరించితిరి, దానియందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని, నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొని యున్న యెడల ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందువారై యుందురు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను" (1 కొరింధి 15:1-4). కాని ఇది ఏలాగున మంచి వర్తమాన మగును? ఎందుకనగా క్రీస్తు మరణము, సమాధి, పునరుత్థానముల ద్వారా ఒకడు రక్షింపబడి నిత్యజీవము పొందుటకు నిరీక్షణ కలవాడాయెను. అపొస్తలుడైన పౌలు మరల ఈలాగు చెప్పెను, "సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను;

ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగ జేయుటకు అది దేవుని శక్తియై యున్నది. ఎందు కనిన—నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దాని యందు బయలు పరచబడుచున్నది" (రోమా 1:16, 17).

మన అనుదిన జీవితములలో మంచి వర్తమానమనగా ఏమిటో మనకు తెలియును. ఏదైన ఒక దీవెన మనకు తటస్థించిన యెడల మనము సంతోషించుచు ఆ సంఘటనను అందరకూ చెప్పుటకు అభిల షింతుము. ఇది స్వాభావికమైనది. క్రీస్తు ద్వారా వచ్చిన మంచి రక్షణ వర్తమానము విషయములో కూడా ఇది నిజము కావలసియున్నది. మనము ప్రభువును అంగీకరించి ఆయన కృపద్వారా రక్షించబడిన యెడల, మనము లోకమంతటికి దీనిని గురించి ప్రచురించుట కోరుకొన వలెను. ఇందు చేతనే క్రీస్తు ఇట్లు చెప్పెను, "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15, 16).

లేఖనములు కూడా దేవుని సువార్తను తెలియజేయుచున్నవి: "యేసుక్రీస్తు దాసుడును, అపొస్తలుడుగా నుండుటకు పిలువబడిన వాడును, దేవుని సువార్త నిమిత్తము ప్రత్యేకింపబడిన వాడునైన పౌలు రోమాలో ఉన్న దేవుని ప్రియులకందరికి (శుభమని చెప్పి) వ్రాయునది. మన తండ్రియైన దేవునినుండియు, ప్రభువైన యేసు క్రీస్తు నుండియు, కృపా సమాధానములు మీకు కలుగునుగాక. దేవుడు తన కుమారుడును మన ప్రభువునైన యేసుక్రీస్తు విషయమైన ఆ సువార్తను పరిశుద్ధ లేఖనములయందు తన ప్రవక్తల ద్వారా ముందు వాగ్దానము చేసెను. యేసుక్రీస్తు, శరీరమును బట్టి దావీదు సంతా

నముగాను, మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన
ఆత్మనుబట్టి దేవుని కుమారునిగాను ప్రభావముతో నిరూపింపబడెను.
ఈయన నామము నిమిత్తము సమస్త జనులు విశ్వాసమునకు విధేయు
లగునట్లు ఈయన ద్వారా మేము కృపను అపొస్తలత్వమును పొంది
తిమి. మీరును వారిలో ఉన్నవారై యేసుక్రీస్తువారుగా ఉండుటకు
పిలువబడి యున్నారు" (రోమా 1:1-7). ఇట్టి సందర్భములోనే పౌలు
దేవుని రక్షణ సువార్తను గూర్చి ఇట్లు చెప్పెను, "అయితే దేవుని
కృపాసువార్తను గూర్చి సాక్ష్య మిచ్చుటయందు నా పరుగును, నేను
ప్రభువైన యేసు వలన పొందిన పరిచర్యను, తుదముట్టింప వలెనని
నా ప్రాణమును నా కెంతమాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుట
లేదు" (అ. కా. 20:24). ఈ వాక్యములు దేవునికిని క్రీస్తునకును మధ్య
నున్న ఏకత్వమును సూచించుచున్నవి. దేవుడు సువార్తను లోకమున
కందించుటకు క్రీస్తును పంపెను. ఇందును బట్టి ఈ మంచి వర్తమాన
మును దేవుని సువార్త లేక క్రీస్తు సువార్త యనవచ్చును.

మరల ఈ మహిమగల సువార్తను చదువుదము. "నాకు అప్ప
గించిన ఆయన మహిమగల సువార్త ప్రకారము" (1 తిమోతి 1:11).
"మా సువార్త మరుగుచేయబడిన యెడల నశించుచున్నవారి విషయ
ములోనే మరుగు చేయబడియున్నది. దేవుని స్వరూపియైయున్న క్రీస్తు
మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు
నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి
మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను. అంధకారములో
నుండి వెలుగు ప్రకాశించునుగాక అని పలికిన దేవుడే తన మహి
మను గూర్చిన జ్ఞానము యేసు క్రీస్తునందు వెల్లడిపరచుటకు మా
హృదయములలో ప్రకాశించెను. గనుక మేము మమ్మును గూర్చి
ప్రకటించుకొనుటలేదు గాని, క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభు
వనియు, మమ్మును గూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచార

కులమనియు ప్రకటించుచున్నాము" (2 కొరింథి 4 : 3-6). సువార్త మహిమ గలదని చెప్పబడెను, అనగా అది పరలోక సంబంధమైనది. అనంతమైనది. ఎందుకనగా అది దేవునియొద్ద నుండియు, క్రీస్తు నొద్ద నుండియు వచ్చెను.

మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలలో "దేవుని రాజ్యమును గూర్చిన సువార్త" యని చాలా సార్లు వ్రాయబడెను. "యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు, (దేవుని) రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచు, ప్రజలలోని ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచు పట్టణములు, గ్రామములలో సంచరించెను" (మత్తయి 4 : 23). "యోహాను చెరపట్టబడిన తరువాత యేసు, కాలము సంపూర్ణమై యున్నది, దేవుని రాజ్యము సమీపించి యున్నది ; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను" (మార్కు 1 : 14, 15). ఇవి జరుగుచున్న కాలములో క్రీస్తును, ఇతరులును రాబోవు దేవుని రాజ్యమును గూర్చిన సువార్తను బోధించిరి, ఇందును బట్టి అప్పుడు దేవుని రాజ్యము ఏర్పడలేదనియు, అది త్వరలో స్థాపించబడుననియు తెలియుచున్నది. తదుపరి ప్రభువు మరణము, సమాధి, క్రీస్తు పునరుత్థానములపై ఆధారపడియున్న సువార్త ప్రకటించబడెను. వాక్యమును అంగీకరించిన వారందరు రక్షించబడి ప్రభువు రాజ్య సంఘములో చేర్చబడిరి (అ.కా. 2).

ఇప్పుడు మనము రక్షణ సువార్తనుగూర్చి చదువుచున్నాము. ఎఫెసులోని క్రైస్తవులతో అపొస్తలుడిట్లు చెప్పెను, "మీరును సత్య వాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి" (ఎఫెసీ 1:13). అలాగైన సువార్త వలననే రక్షణ అందజేయబడుచున్నది. కొన్ని పర్యాయములు మనము రక్షణ మార్గముయొక్క సువార్తను

గురించి మాట్లాడుదుము. ఇది మానవ రక్షణకు ప్రభువు ఏర్పరచిన మార్గమే.

తరువాత మనకు సమాధాన సువార్త కలదు. రోమా 10:15లో చూచిన "ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి" అని వ్రాయబడినది. "ఏలాగనగా మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొని, నీతియను మైమరువు తొడుగుకొని, పాదములకు సమాధాన సువార్త వలననైన సిద్ధ మనస్సను జోడు తొడుగుకొని నిలువబడుడి; ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి, దానితో మీరు దుష్టుని అగ్నిబాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు" (ఎఫెసీ 6:14-16). సువార్త సమాధానమును కలుగజేయును—మనస్సులో సమాధానము, ఆత్మలో సమాధానము, సహోదరులతో సమాధానము; క్రీస్తు సమాధానార్థమైన వ్యక్తి-ఆయన సువార్త ఆయన అనుభవించిన సమాధానమును అనుగ్రహించును—అది ఏదనగా దేవునితో సమాధావము నిశ్చయముగా ఇది మంచి వర్తమానము.

"ఆఖరుగా మనకు నిరీక్షణ సువార్త చెప్పబడెను. మరియు గత కాలమందు దేవునికి దూరస్థులును, మీ దుష్క్రియల వలన మీ మనస్సులో విరోధభావము గలవారునైయుండిన మిమ్మును కూడ తన సన్నిధిని పరిశుద్ధులుగాను, నిర్దోషులుగాను, నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణము వలన ఇప్పుడు మిమ్మును సమాధాన పరచెను. పునాది మీద కట్టబడినవారై స్థిరముగా ఉండి, మీరు విన్నట్టియు, ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త వలన కలుగు నిరీక్షణ నుండి తొలగిపోక, విశ్వాసమందు నిలిచియుండిన యెడల ఇది మీకు కలుగును. పౌలను నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని" (కొలస్స 1 : 21-23). సువార్తను అంగీకరించుటవలన ఒకనికి నిత్యజీవమునందు

నిరీక్షణ కలుగును. దీనిని గూర్చియే గ్రంధకర్త చెప్పెను. నిరీక్షణ మరి యే విధముగాను కలుగదు.

పౌలు నా సువార్త లేక మన సువార్త అని చాల పర్యాయములు చెప్పెను ఇందు అతని యుద్దేశ మేమి? ప్రభువు సర్వలోకమునకు ప్రకటించుడి యని యిచ్చిన సువార్తనే, అతడును, మిగతా వారును పొందిన సువార్తనే అతడు పేర్కొనుచున్నాడు. ఈ విషయములో అతడీ విధముగ చెప్పెను: "అనగా మా సువార్త, మాటతో మాత్రము గాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్న సంగతి మాకు తెలియును. మీ నిమిత్తము మేము మీ యెడల ఎట్టివారమై యుంటిమో మీరెరుగుదురు" (1 థెస్స 1:5). ఇక్కడ చూపించబడినట్లును, రోమా 1:16లో వ్రాయబడినట్లును ఈ సువార్త నమ్మి విధేయులైన వారిని రక్షించు శక్తి కలదై యున్నది.

అలాగైన ఇది లేఖనముల ప్రకారమైన సువార్తయే. ఇది చాలా సామాన్యమైనది, చాలా శక్తి కలది. ఇది ఈ దినమున కూడ ఆధునికమై క్రీస్తు వలె కాల పరిణామము లేనిది. ఇది రక్షించును, నిరీక్షణ ననుగ్రహించును. సువార్త యొక్కటే, అది అందరకు ప్రచురించబడవలసి యున్నది. ఇది క్రీస్తు వలన, దేవుని వలన కలిగినదై మహిమ గలది. ఇది ఆశీర్వదించును, ఎదురొ్కనును. బాధ్యతలను కలిగించును. ఇది అందరి కొరకు యున్నది. ఇది నిజముగా మంచి వర్తమానము.

— జె. సి. ఛోట్

## క్రీస్తు వారి రెండవ రాకడ

(గత సంచిక తరువాయి)

—విక్టర్ డి. తురాక, తెనాలి.

### రాకడకు గుర్తులు అవి చెప్పుకొనేవి

(iii) మత్తయి 24:28లో—"పీనుగు ఎక్కడ వుండునో అక్కడ గద్దలు పోగవును" - ఇచ్చట యూదా జనాంగము 'పీనుగుగాను, దానిని పీక్కొని తినుటకు రోమా సైన్యమను గద్దలు' పోగయినవి. రోమా సైనికులు జెండాలమీదను డాలు మీదను, శిరస్త్రాణముల మీదను 'Roman Eagle' అయిన గద్ద గురుతు వుండుట కూడా విశేషమే!

(iv) మత్తయి 24:30—"అప్పుడు మనుష్య కుమారుని సూచన ఆకాశమందు కనబడును. అప్పుడు మనుష్య కుమారుడు ప్రభావముతోను ఆకాశ మేఘారూఢుడై వచ్చుట చూచి భూమిమీదనున్న సకల గోత్రములవారు రొమ్ము కొట్టుకొందురు." ఈ మాటలు గూడ "రెండవ రాకడలోనివి" కావు. 'మనుష్య కుమారుని సూచన ఆకాశమందు కనబడుట' అనగా, యెరూషలేము నాశనములో, ఆకాశమందు తండ్రి కుడిపార్శ్వమున కూర్చున్న మనుష్య కుమారుని, నిర్ణయము వున్నదని - వారికి తీర్పుతీర్చుటకు 'క్రీస్తువారు దిగివచ్చినట్లుగా' వర్ణింపబడినది. పాతనిబంధనలో ఒక పట్టణ ప్రజలను శిక్షించుటను, 'యెహోవా వారిని దర్శించిన దినము', 'యెహోవా రాకడ దినము' మొదలగు వాక్యములు వాడబడినవి (యోవేలు 1:15, 2:1, యెషయా 13:6, యిర్మియా 46:10, యెహెజ్కేలు 30:2, ఆమోసు 5:18, జెఫన్యా 1:7, 14; ఓబద్యా 1:15).

"భూమిమీదవున్న సకల గోత్రములవారు రొమ్ము కొట్టుకొం

దురు"-యేసుక్రీస్తు వారి దర్శనదినమైన యెరూషలేము నాశనమును చూచినప్పుడు, ఆ సంగతి విన్నప్పుడు, ప్రపంచమంత చెదరియున్న యూదులు, దిక్కుతోచక రొమ్ము కొట్టుకొని, వస్త్రములు చించుకొని, నెత్తిన బూడిద, ధూళి పోసికొని, శోకించినట్లు చరిత్రద్వారా తెలియుచున్నది.

(v) మత్తయి **24:31**—"మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశముయొక్క ఈ చివరినుండి, ఆ చివరి వరకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొన్న వారిని పోగుచేయుదురు" ఈ సంగతికూడా 'రెండవ రాకడకు' సంబంధించినది కాదు. యెరూషలేము నాశనమైనందున, క్రీస్తు సంఘముయొక్క మొదటి శత్రువు తొలగిపోవుటచే (అ.కా. 8:1-3) క్రీస్తు సువార్త ప్రపంచమంత వ్యాప్తి జెందుటకు మార్గము సరళమాయెను. యిచట "దూతలు" సువార్త సేవకులు, ఆకాశము క్రిందనున్న సమస్త సృష్టికి అప్పటికే సువార్త ప్రకటింపబడినట్లు - కొలస్స 1:18లో వ్రాయబడియున్నది. భూదిగంతములవరకు ఈ సువార్త వెళ్ళవలసి యుండెను (అ.కా. 1:8).

(vi) మత్తయి 24:32-33 "అంజూరపు కొమ్మ లేతదై చిగురించుట చూచునప్పుడు" అనగా "మీరీ సంగతులు జరుగుట చూచునప్పుడు" అని - "అది మీ సమీపముననే, ద్వారము దగ్గరే యున్నదని తెలిసికొనుడి" (తెలుగు రిఫరెన్సు బైబిలు) 'అది' అనగా యెరూషలేము నాశనము గనుక కొండలకు పారిపొండని హెచ్చరిక. ఈ వాక్యములోని "ద్వారము దగ్గరే వున్నది"లో కాంతమని చెప్పుటయు, సంఘము ఎత్తబడుట అప్పుడు జరుగునని చెప్పుటయు యిచ్చట లేవు. అవి జరుగుట చూచినప్పుడు యూదయలో వుండువారు కొండలకు పారిపోవలెను.

(vii) మత్తయి 24 : 34 "ఇవన్నియు జరుగు వరకు ఈ తరము గతించదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను". 'ఈ తరము' అనగా - యేసుక్రీస్తువారు మాట్లాడుచున్నప్పుడు వినుచున్న ప్రజలే "వారి తరము". యెరూషలేములోని ప్రజలు "వాని రక్తము మా మీదను, మా పిల్లల మీదను ఉండుగాక" యని మత్తయి 27 : 25లో వారు అంగీకరించిన దానిని బట్టియు; "హేబేలు మొదలుకొని ...... భూమి మీద చిందింపబడిన నీతిమంతుల రక్తమంతయు, ఆ తరమువారి మీదికి వచ్చునని మత్తయి 23 : 35లో చెప్పబడిన యేసయ్య మాటల వలనను" - "యెరూషలేమా! యెరూషలేమా! ... మీ యిల్లు మీకు విడువబడినది" మత్తయి 23 : 37-38లో క్రీస్తువారు యెరూషలేము నాశనమునకు అనుమతించినందు వలనను, క్రీస్తువారు శిలువ మరణ మొంది, చనిపోయి సమాధి చేయబడి, తిరిగి లేచి పరలోకమునకు వెళ్ళిన 37 సంవత్సరములకు అప్పటి తరమువారి మీదికి అవన్నియు వచ్చెను.

## D. జెకర్యా 14వ అధ్యాయము:-

క్రైస్తవులమని చెప్పుకొనే వారిలో అధిక భాగము జెకర్యా 14వ అధ్యాయము "క్రీస్తువారి రెండవ రాకడను" గూర్చి అని అభిప్రాయము కలిగి యున్నారు. గాని అది నిజము కాదు. ఇది కూడా యెరూషలేము నాశనమును గూర్చియే చెప్పుచున్నది.

(i) జెకర్యా 14 : 1 "ఇదిగో యెహోవా దినము వచ్చుచున్నది" అనగా అది లోకాంతము కాదు. "యెహోవా దినము అనునది అలంకార రూపంలో వాడబడినది. యెషయా 13లో బబులోను నాశనమును, యెషయా 17లో దమస్కు నాశనమును యెషయా 18లో కూషు నాశనమును, యెషయా 19లో ఐగుప్తు నాశనమును

గూర్చి అదే అలంకారములో వాడబడినది గనుక జెకర్యా 14లో అది యెరూషలేము నాశనమును గూర్చియే.

(ii) జెకర్యా 14 : 4 "ఆ దినమున యెరూషలేము యెదుట తూర్పుతట్టున నున్న ఒలీవ కొండమీద ఆయన పాదముంచగా ఒలీవ కొండ తూర్పు తట్టునకును పడమటి తట్టునకును నడిమికి విడిపోయి సగము కొండ ... లోయ ఏర్పడును". "వెయ్యేండ్ల పరిపాలనవారు" ఈ వాక్యమును, క్రీస్తువారు భూమికి దిగి వచ్చునని ఋజువు చేయుటకు వాడుదురు. ఎందుకంటే అ. కా. 1 : 11లో కూడా చెప్పబడినది అందురు. అ. కా. 1 : 11 జాగ్రత్తగా పరిశీలించిన యెడల-యేసయ్య మరల ఒలీవల కొండ మీదకు వచ్చునని చెప్పుట లేదు. ఏ రీతిగా వెళ్ళెనో ఆ రీతిగానే (in like manner) తిరిగి వచ్చును. ఏ రీతిగా వెళ్ళినాడో అ. కా. 1 : 9లో వున్నది.

".. ఒక మేఘము ఆయనను కొనిపోయెను". ఆ విధముగానే ఆయన వచ్చినప్పుడు "ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలమునకు మేఘముల మీాద కొనిపోబడుదుము (1 థెస్స 4 : 17)". "ఒలీవల కొండ మీాద ఆయన పాదములుంచగా" అను ప్రవచనము - రెండవ రాకడకు సంబంధించినది కాదు. యెరూషలేము నాశనమును గూర్చి ప్రవచించినప్పుడు యేసుక్రీస్తువారి పాదములు ఒలీవల కొండమీాదనే వుండెను (మత్తయి 24 : 3, లూకా 19 : 41-44). క్రీ॥ శ॥ 70లో రోమా సైన్యము యెరూషలేమును ముట్టడి వేసినపుడు సైన్యాధిపతియైన (Titus) 'తీతు' ఒలీవల కొండ మీాద దిగెను. అతనికి సహాయముగా యెరికో నుండి, పదియవ సేన వచ్చి ఒలీవల కొండ మీాద తీతును కలసికొనెను. సైన్యములు కొండను పూర్తిగా నింపివేసెను. కొంత సైన్యము ఉత్తర దిక్కుగాను, కొంత సైన్యము దక్షిణ దిక్కుగాను ఒలీవల కొండనుండి బయలుదేరి ముట్టడి ప్రారంభించగా, ఒలీవల కొండే చీలిపోవుచున్నట్లు కనబడెననియు, మధ్యనున్న

కాళీ స్థలము ఒక లోయగా కనబడెనని, చరిత్రకారుడైన 'జోసీఫస్ (Lig vi, C, 3) లో వ్రాసెను. ప్రవచనములో చెప్పబడినట్లు అ నెరవేరెను.

(iii) జెకర్యా 14 : 5-7 "లోయ అజీలు వరకు సాగగా...' సైన్యముల మధ్య లోయవలె ఏర్పడిన స్థలము అజీలు వరకు ఉండున గనుక, అక్కడ వరకు నిర్భయముగా వెళ్ళవచ్చునని, 'అ కొం లోయ అను మాట హెబ్రీ బైబిలులోను, ఇంగ్లీషు బైబిలులోను తెలుగు రిఫరెన్సు బైబిలులోను "నా కొండలోయ లోనికి" అని వున్నది ఉపమానముగ 'నా కొండ లోయ' అనియు, అ మార్గమ యెరూషలేము వాసులకు మాత్రమే తెలిసినది. రాజైన ఉజ్జియ కాలములో జరిగిన భూకంపమునకు (ఆమోసు 1:1) జనులు పా పోయిన మార్గమదే. రాజైన సిద్కియా, కర్ణీయుల ముట్టడినుం తప్పించుకొని పోయిన మార్గ మదే. అ మార్గము రాజు తోట దగ్గ రెండు గోడల మధ్యనుండి మైదానము వరకు రహస్యముగా పోవు (2 రాజులు 25:1-5). పరిశుద్ధు లందరు అ మార్గమున బయటికి వెళ్ల వలెను. యేసయ్య కూడా పరిశుద్ధులకు చెప్పిన సంగతి అదే (మత్తయ 24:16). తరువాత కలుగు వెలుగు క్రీస్తు సువార్తను గూర్చిన ప్రవ నములు.

## iv) జెకర్యా 14:8-9-"జీవజలములు'

ఈ ప్రవచనములు ఆత్మీయ అర్థముతో క్రీస్తునందును, క్రీస్తు సంఘమందును నెరవేరినది, నెరవేరుచున్నది (లూకా 24:47, అ.కా 1:8, కొలస్స 1:23, యోహాను 7:38-39, అ.కా. 4:12, 1 తిమో 6:15 చదివిన నెరవేర్పు చూడగలము). ఎఫెసి 4:4-5. దేవుడు ఒక్కడే ప్రభువు ఒక్కడే, విశ్వాసము ఒక్కటే, బాప్తిస్మము ఒక్కటే, శరీరమ

ఒక్కటే, ఆత్మయు ఒక్కడే, నిరీక్షణకూడా ఒక్కటే. ఈ సంగతు లన్నియు అలంకార రూపములో జెకర్యా చెప్పెను.

## E) యెషయ 11వ అధ్యాయము :

"వెయ్యేండ్ల పరిపాలనవారు" ఎక్కువగా ఉపయోగించు మరి యొక అధ్యాయము యిది. ఇక్కడ చెప్పబడిన తోడేలు, చిరుత పులి, కొదమ సింహము, ఎలుగులు, నాగుపాము మొదలగు వాటి మీద జరుగు "జంతు శాస్త్ర సంబంధమైన" మార్పులను గూర్చి మాట్లాడుట లేదని గ్రహించవలెను. ఇవి మనుష్యులలోని క్రూర స్వభావములకు పోలికలు మాత్రమే. ఇచ్చట గల మొదటి వచనము యెషయ 11:1; పౌలు, అ.కా. 13:22-24లో ప్రస్తావించెను. ఆ వచనము క్రీస్తువారి మొదటి రాకడకు చెందినదని చెప్పెను. అ.కా. 13:29లో "ఆయనను గూర్చి వ్రాసినవన్ని నెరవేరిన వనెను. అ.కా. 13:32-33లో, క్రీస్తు తిరిగి లేచుటవలన, పితరులకు చేసిన వాగ్దానము, వారి కాలములో నెరవేరినట్లు తెలిపెను. పౌలు, వాటిని నెరవేరిన సంగతులలో చేర్చితే, "వెయ్యేండ్ల పాలన" వారు, వాటిని భవిష్యత్తు కాలానికి మార్చి చూచుచున్నారు. యెషయ 11:2 యొక్క నెరవేర్పును, మత్తయి 3:16, మార్కు 1:10, లూకా 3:22లో చూడగలము. యెషయ 11:10ని పౌలు, రోమా 15:12 నెరవేరినట్లు తెలిపెను. యెషయ 11 : 11 యొక్క నెరవేర్పును 2 దిన 36:22-23లోను ఎజ్రా 1 : 1-3లోను జరిగినట్లును, ఆ విధముగా జరుగునని యెషయ 49 : 6 లోను యెషయ 44 : 28, 45 : 1లోను చూడగలము. (2 రాజులు 5 : 22-26, హోషేయ 11 : 11, జెకర్యా 10 : 8-10 కూడా చదువుము).

క్రీస్తును అంగీకరించినప్పుడు, వారి మనస్సు పరివర్తన చెంది క్రూరస్వభావములు మానుదురని, ఎవరికి ఏ భయము వుండదని, ప్రేమ అనునది క్రైస్తవుల ముఖ్య సూత్రమని అర్థము.

F ) హగ్గయి 2 : 6-7 "... ఇక కొంత కాలమునకు ఇంకొక్కమారు ఆకాశమును భూమిని సముద్రమును నేలను నేను కంపింపజేతును నేను అన్యజనులందరిని కదలింపగా అన్యజనులందరి యొక్క యిష్ట వస్తువులు తేబడును. ఈ మందిరమును మహిమతో నింపుదును. ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు".

'వెయ్యేండ్ల పాలనవారు' ఈ వాక్యములోని సంగతులు వారి పరిపాలనకు ముందు జరుగు సంగతులుగా చెప్పుకొనుచున్నారు. అన్యజనులందరికి యిష్టమైన సంగతి 'వెయ్యేండ్ల పరిపాలనే' అనుచున్నారు, గాని ప్రవక్తయైన హగ్గయి, నిలచిపోయిన దేవాలయ నిర్మాణమును తిరిగి ప్రారంభించవలసినదిగా యూదులను ప్రభోధించుచున్నాడు. దేవాలయ పునాదులు వేయబడినవి గాని సమరయుల ఆటంకము వలన పదహారు సంవత్సరములు పని నిలచిపోయెను. 15, 16 వచనములలో చూచినట్లయిన, ప్రవక్త వెనుక జరిగిన సంగతులను చూచుచున్నాడు. గాని, 'వెయ్యేండ్ల పాలనవారు' భవిష్యత్తులో చూచుచున్నారు. భవిష్యత్తుకు చూచినా ఏమి జరుగుచున్నది? దేవాలయము మరల కట్టబడునది, క్రీస్తు మొదటి రాకడకు ప్రపంచమును సిద్ధపరచుటకే గదా? ఆ విధముగా జరిగినప్పుడు భూమి, ఆకాశము, సముద్రము కదలింపబడినవి కదా! క్రీస్తు సువార్త వలన భూలోకము తల్లక్రిందు చేయబడినట్లు అ. కా. 17 : 6లో చదువుచున్నాము గదా!

"మీరు అనుకొనని గడియలో మనుష్య కుమారుడు వచ్చును గనుక మీరు సిద్ధముగా వుండుడి" (మత్తయి 24 : 44).

"ఆ కాలమున సమాధులలో వున్నవారందరు ఆయన శబ్దము విని, మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును, కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28, 29).

(సశేషం)

సంక్షిప్త ప్రసంగము :

# క్రీస్తు రాజ్య తత్వము

## *(The Nature of the Kingdom of Christ)*

1. ఈ లోక సంబంధమైనది కాదు :

a) భూలోక రాజ్య బలమువలన ఆరంభము కాలేదు. దానియేలు 7:13, 14; అపొ.కా. 2:30-36

b) భూలోక యుద్ధముల వలన, శక్తివలన నిలబడేది, వ్యాప్తి చేయబడేది కాదు. యోహాను 18:36; 2 కొరింథీ 10:3, 4; ఎఫెసీ 6:13.

c) ప్రభువులను కాదు గాని, పరిచారకులను కలిగి యుంటాది మత్తయి 20:25-28.

2. దానికి సరిహద్దులు లేవు :

లూకా 17:20, 21; అపొ.కా. 10:34, 35.

a) భూలోక రాజ్యము కాదు, ఏ ఒక్క ఖండానికి పరిమితి చేయబడింది కాదు. యెషయా 2:2, 3; మార్కు 16:15.

b) ఏదో ఒక జనాంగమునకు, భాష గల వారికి మాత్రమే వర్తించేది కాదు మత్తయి 28:18-20; మార్కు 16:15.

3. అది ఆత్మీయ రాజ్యము : దానికున్న రాజ్య లక్షణములు :

a) రాజు - యేసుక్రీస్తు, యెష 9:6; యిర్మి 23:5, 6; లూకా 1:31-33; యోహాను 18:37; అపొ.కా. 2:22-36; 1 కొరింథీ 15:24-26. క్రీస్తే ప్రభువులకు ప్రభువు.

b) రాజ్య విస్తీర్ణము - ఈ లోకమంతా, మీకా 4:1, 2; మార్కు 16:15, 16; రోమా 16:25, 26; కొలస్స 1:23. అన్ని జనాంగములలో యున్న క్రైస్తవు లందరు ఆయన రాజ్యము.

c) రాజ్య పౌరులు - అన్ని జనాంగముల వారు. యెషయా 2:2,3; మత్త 28:18-20; రోమా 10:12, 13; అపొ.కా. 10:34, 35.

d) శాసనము - క్రీస్తుయొక్క క్రొత్త నిబంధన. యాకోబు 1:25; 2:12; 2 తిమో 3:16, 17; గలతీ 1:8, 9; 1 కొరింధీ 4:6; ప్రక 22:18, 19.

4. యేసు చెప్పిన ఉపమానములలో కనబడు దాని తత్వము :

a) దాని విలువ - దాచబడిన ధనము, అమూల్యమైన ముత్యమును పోలియున్నది. మత్తయి 13:44-46.

b) దాని అభివృద్ధి, ప్రభావములు - ఆవగింజ, పులిసిన పిండిని పోలియున్నది. మత్త 13:31-33.

c) దాని బహుమానములు - తలాంతులు. మత్త 25:14-30.

d) ఈ లోకాంతమందు దాని ప్రతి ఫలము వచ్చును.
—గోధుమలు, గురుగులు. మత్త 13:24-30, 36-43.

ముగింపు :

—నీవు క్రీస్తు రాజ్య పౌరుడవా ?
—సువార్తకు లోబడుము, రాజ్య పౌరుడవు కమ్ము.

---

## దేవునితో నడచుట

## *(Walking with God)*

గోత్ర కర్తలలో హనోకు అసామాన్యుడు. అతడు మరణాన్ని రుచి చూడలేదు. దేవుడు కొనిపోయిన యిద్దరిలో అతడు మొదటి వాడు, ఏలియా రెండవ వాడు. హనోకును గూర్చి ఆదికాండము 5:21-24లో వ్రాయబడి యున్నది. 24వ వచనములో హనోకును

దేవుడు కొనిపోయినట్లు మనం చూడగలము : హనోకు దేవునితో నడిచెను. దేవుడతని కొనిపోయెను గనుక అతడిక లేకపోయెను. హనోకు దేవునితో నడిచాడు గనుక మరణము చూడకుండునట్లు అతనికి అనుగ్రహించబడినది.

మరణాన్ని గూర్చి మానవుడెల్లప్పుడు భయపడుతూనే యుంటాడు, ఏలాగైనా సరే మరణాన్ని జయించాలని ప్రయత్నిస్తాడు. హనోకు దేవునితో నడిచాడు గనుక అతడు మరణాన్ని రుచి చూడకుండగనే కొనిపోబడ్డాడని గమనించుదము. అయితే దేవునితో నడచుట అంటే యేమిటో తెలిసికొందము.

హెబ్రీ 11:5 మనకు సహాయకారి కాగలదు. "విశ్వాసమును బట్టి హనోకు మరణము చూడకుండునట్లు కొనిపోబడెను; అతడు కొనిపోబడకమునుపు దేవునికి ఇష్టుడై యుండెనని సాక్ష్యము పొందెను. కాగా దేవుడతని కొనిపోయెను గనుక అతడు కనబడలేదు". హనోకు దేవునితో నడిచెను గనుక దేవుడతని కొనిపోయెనని మోషే తెలియజేసాడు. హెబ్రీ పత్రిక లేఖకుడు అతడు దేవునికి ఇష్టుడై యుండెను గనుక అతడు కొనిపోబడెనని బోధించాడు. దేవునికి ఇష్టుడై యుండాలంటే ఆయనతో నడవాలి, ఆయనతో నడవాలంటే ఆయనకు ఇష్టుడై యుండాలి.

ఇప్పుడు మనము 1 యోహాను 3:22ను చూచుకొందము. "మరియు మన మాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయన వలన మనకు దొరకును". మన మాయన ఆజ్ఞలను గైకొనుట వలననే ఆయన దృష్టికి ఇష్టమైన వారముగా యుంటామని ఈ వచనము విశదీకరించుచున్నది. దేవునితో నడచుట అనగా ఆయనకు ఇష్టుడై యుండుటతో సమానము గనుక, ఒకడు దేవునితో నడుచుచున్నప్పుడు

ఆయన ఆజ్ఞలను గైకొనుచున్నాడని మనము గ్రహించగలము. గనుక హనోకు దేవునికి విధేయుడైన మనుష్యుడు. మరియు అతని విధేయత వలన అతనికి గొప్ప బహుమానము లభించినది.

ప్రియ చదువరీ, అవిధేయుడవై యుండి దేవునితో నడవాలంటే అది సాధ్యము కాదు. "ఆయనతో కూడ సహవాసము గలవారమని చెప్పుకొని చీకటిలో నడిచినయెడల మన మబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము" (1 యోహాను 1:6). దేవుని ఆజ్ఞలను గైకొనుట ద్వారానే మన మాయనతో నడుచుచున్నామని చెప్పగలము. అట్లు చేసినయెడల మనము కూడ బహుమానము పొందగలము. హనోకు వలె మనము కొనిపోబడము గాని, ఈ జీవితానంతరము ఇక మరణ భయము లేకుండా నిత్యజీవిత ప్రవేశము మనకు దొరుకును. "మెట్టుకు సహోదరులారా, మేము ప్రభువైన యేసు ద్వారా మీకిచ్చిన ఆజ్ఞను మీ రెరుగుదురు. కాగా మీ రేలాగు నడుచుకొని దేవుని సంతోష పరచవలెనో మావలన నేర్చుకొనిన ప్రకారముగా మీరు నడుచుకొను చున్నారు. ఈ విషయములో మీరు అంతకంతకు అభివృద్ధి నొందవ నని మిమ్మును వేడుకొని ప్రభువైన యేసునందు హెచ్చరించు చున్నాము" (1 థెస్స 4:1, 2).

—విక్టర్ M. ఎస్సూ[illegible]

---

## దేవుని సర్వశక్తి

### *(The Omnipotence of God)*

—జిమ్ ఓ కానర్

దేవుని సర్వశక్తి బ్రహ్మాండమైనది. పరమాణువు బాంబు వలన ఉద్భవించిన శక్తి ఊహాతీతమైనదని లేదా అంతరిక్ష నౌకను రోదసీలోనికి కొనిపోయే శక్తి గంభీరమైనదని నీవనుకొనుచున్న యెడల దేవుని శక్తి నీకు సమస్యగానే యుండును. అది సమస్య అయినను,

కాకపోయినను దేవుని గూర్చి సరియైన అవగాహన కలిగి యుండుటకు, ఆయన యెదుట వినయము కలిగి యుండుటకు దానిని గూర్చి మనం తెలిసికోవాలి.

## సర్వశక్తి అంటే ఏమిటి?

సర్వశక్తి (Omnipotence) అనే పదం మూల భాషయైన లాటిన్‌లో 'సర్వశక్తిమంతుడు' అనే భావాన్ని కలిగి యున్నది. అది సాధారణంగా దేవునికి మాత్రమే వాడబడే పదం. ఆయన ఒక్కడే సర్వశక్తిమంతుడు లేదా అమిత శక్తిమంతుడు. హార్వే ఎవరెస్టు ఇట్లు వ్రాసాడు: "దేవుడు అబ్రాహాముతో ఇట్లన్నాడు: "నేను సర్వశక్తి గల దేవుడను. నా సన్నిధిలో నడుచుచు నిందా రహితుడవై యుండుము" (ఆది 17 : 1). "నీవు సమస్త క్రియలను చేయగలవనియు నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని" అని దేవునితో యోబు అన్నాడు (యోబు 42 : 2). దేవునికి సమస్తమును సాధ్యమే యని యేసు చెప్పాడు. ఇది బైబిలు అంతటిలో కనబడు బోధ. సృష్టికర్త యొక్క ఈ లక్షణాన్ని ప్రకృతి ప్రచురపరచుచు వర్ణించుచున్నది. ఈ విశ్వములో యున్న శక్తి అంతా దేవునికి చెందును. గనుక దేవుడు సర్వశక్తిమంతుడు. విజ్ఞాన శాస్త్రము ఎరిగినంత మట్టుకు పదార్థము చలనము జీవము లేనిది, మృతమైనది. అది చలించుచున్నట్లగుపడినను, బాహ్యశక్తి వలన అది చలింపజేయబడుచున్నది. మానవునికున్న శక్తి ఏదయినను అది వేరే స్థానము నుండి పొందినది. గనుక వివిధములైన చలన శక్తి రేఖలు సర్వశక్తుని హస్తము నుండి ఉద్భవించినవే" (The Divine Demonstration, P. P. 143). సర్వశక్తి అనగా తాను ఇచ్ఛయించుకొనిన దాని నంతటినీ కలుగజేయగల శక్తి యని మరొక గ్రంథకర్త నిర్వచించాడు (Evans P. 31)

## ఋజువు పరచబడిన దేవుని శక్తి

శక్తిని ఆరోపించుకోవడం అసాధారణం కాదు. దేవతార్చకులు తమ దేవుండ్లకు ఏదేదో శక్తి ఉన్నదని ఆరోపించుకొనేవారు. "మా దేవుడు మీ దేవుని ఓడించగలడు" అనే సూత్రంతో వారు యుద్ధములాడేవారు. అయితే వారి దేవుండ్లు మాత్రము ఎన్నడు తమ శక్తిని రుజువు పర్చలేదు. ఈ సత్యాన్ని గిద్యోను (న్యాయా 6:31), ఏలియా (1 రాజులు 18), యెహూ (2 రాజులు 10) మొదలగువారు నిరూపించారు. అయితే సర్వశక్తుడైన దేవుడు తన సర్వశక్తిని నిరూపించాడు! దీనిని మనం రుజువు చేయగలం, చేస్తాం.

శూన్య సృష్టి (exnihilio creation) ద్వారా దేవుడు తన శక్తిని నిరూపించాడు, అంటే ఆయన శూన్యమునుండి సృష్టిని కలుగజేసాడు. బుద్ధి పూర్వకముగా అంధులైనవారు తప్ప మిగిలిన వారిలో ఎవరును కాదనలేని విధంగా దానిని దేవుడు రుజువు పర్చాడు. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని మోషే వ్రాసినప్పుడు, అతడొక గంభీర సత్యాన్ని క్లుప్తంగా రికార్డు చేసాడు (ఆది 1:1). అది బ్రహ్మాండమైనది, ఏలయనగా అది ఆజ్ఞా పూర్వ సృష్టి. ఆయన ఆజ్ఞ యిచ్చాడు, సృష్టి కలిగింది! కీర్తనల గ్రంథకర్త ఇట్లన్నాడు: "ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను" (కీర్త 33:9). దాని విస్తీర్ణతలో కూడ అది బ్రహ్మాండమైనది. అనూహ్యమైన విశ్వము యొక్క విస్తీర్ణతను గూర్చి బేసిల్ ఓవర్టన్ ఇట్లు చెప్పాడు: "మనము ఎక్కడయున్నామో ఖచ్చితంగా శాస్త్రజ్ఞులకు తెలియక పోయినను, పాలపుంత అనబడే నక్షత్రవీధి (Milky way galaxy) లో మనమున్నాము.

పాలపుంత అనబడే నక్షత్రవీధి (galaxy) ఒక్కటి మాత్రమే

యుంటే, దేవుడు ఈ విశ్వాన్ని గూర్చి, నక్షత్రాలను గూర్చి చెప్పిన దానిని స్థిరపరచుటకు అది సరిపోతాది. పాలపుంత నక్షత్రవీధి యొక్క వ్యాసము 100000 కాంతి సంవత్సరములును, దానిమందము 200 కాంతి సంవత్సరములును ఉన్నట్లు శాస్త్రజ్ఞులు చెప్పుదురు. దాని గంభీరతను ఊహించుకోడానికి ప్రయత్నించు–వెలుగు సెకనుకు 186000 మైళ్ల వేగము చొప్పున ప్రయాణించుచుండగా ఈ పాలపుంతను దాటుటకు ఒక లక్ష సంవత్సరములు పట్టును!" (Magnolia Messenger, April 1986). మనమున్న నక్షత్రవీధి యొక్క విస్తీర్ణతను చూచునప్పుడు. లక్ష కోట్ల నక్షత్రవీధులలో అది యొకటి మాత్రమే యని గ్రహించేసరికి దేవుని యొక్క గంభీర శక్తిని, ఈ విశ్వము యొక్క అనూహ్యమైన శక్తిని తెలిసికోగలవు. "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచుర పరచుచున్నది" యను మాట వాస్తవమే (కీర్త 19 : 1).

ఈ విశ్వము యొక్క విస్తీర్ణతనుండి మనము భూమిని, దాని నివాసులను గమనిద్దాం. అట్లు చేయడంలో దేవుని శక్తిని తక్కువ చేయంగాని వక్కాణిస్తాము. ఈ విశ్వాన్ని సృష్టించిన దేవుడే సీతాకోక చిలుకను కూడ చేసాడు! ప్రకృతి యొక్క సౌందర్యాన్ని వర్ణిస్తామనం జీవితంలో మిగిలిన సంవత్సరాలన్నిటిని గడిపేయవచ్చు. మానవుని గూర్చి ఆలోచించు. ఆలోచించే, యోచించే, చలించే, క్రియ ప్రతిక్రియ చేసే యంత్రం అతను. అందుకే దావీదువలె, "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందును బట్టి నేను నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. నీ కార్యములు ఆశ్చర్యకరములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది" యని చెప్పగలము (కీర్తన 139 : 14).

అద్భుతములు చేయుగలిగే శక్తినిబట్టి కూడ దేవుని శక్తి రుజువు
చేయబడింది. ప్రకృతిని చేసినవాడే ప్రకృతిని అలంకరించగలడు.
ఎర్ర సముద్రము రెండు పాయలుగా చేయబడుట (నిర్గ 14 : 21,22),
సూర్యుడు నిలిచి పోవుట (యెహోషువ 3 : 16, 2 రాజులు 2 : 8),
సూర్యుడు వెనుకకు తిరుగుట (2 రాజు 20 : 9-11), యొర్దాను న
దిప్పు రెండుమారులు పాయలగుట (యెహో 3: 6; 2 రాజులు 2:8)
సింహముల నోళ్లు మూయించబడుట (దానియే 6 : 16-23) మొదలగ
మహాత్కార్యములలో తాను చేసిన సృష్టిని భంగపరచుటకు, అదు
పులో యుంచుటకు దేవునికి గల శక్తి నిరూపించబడుట మనమ
చూడగలము.

యేసు నందు విశ్వాసము ఉద్భవించునట్లు ఈశక్తి యే
ద్వారా, యేసుచేత వినియోగించబడింది (యోహా 20 : 30, 31
పెంతెకొస్తునాడు పేతురు యూదులతో ఇట్లన్నాడు: "ఇశ్రాయే
వారలారా, యీ మాటలు వినుడి. దేవుడు నజరేయుడగు యేసుచే
అద్భుతములను మహాత్కార్యములను సూచక క్రియలను మీ మధ్య
చేయించి ఆయనవలన మెప్పు పొందిన వానిగా మీకు కనబరచె
ఇది మీరే యెరుగుదురు" (అపొ. కా. 2 : 22). ఈ అద్భుతము
అన్ని రూపములలోను కనబడ్డాయి. అవి తుఫానును నిమ్మళించుట
ప్రకృతిపై శక్తిని (మత్త 14:22, 33), కుష్ఠరోగులను శుద్ధి చేయుట
రోగములపై శక్తిని (లూకా 17 : 11-19), గదరేనీయుల దేశము
ప్రయాణిస్తూ ఒక మనుష్యునిలో నుండి అపవిత్రాత్మలను వెళ్ల గొ
టలో దయ్యములపై శక్తిని (లూకా 8:26-39), కొంచెములో అ
వేల మందికి ఆహారము పెట్టుటలో భౌతిక వస్తువులపై శక్తిని (మ.
14 : 13-21), చనిపోయిన లాజరును బ్రదికించుటలో మరణము
శక్తిని (యోహా 11 : 1-44) ఈ అద్భుతములు నిరూపించుచున్న
ఈ విషయంలో మనకు కష్టమేమీ లేదు; "ఏలయనగా ఆకాశము

న్నవియు, భూమి యందున్నవియు, దృశ్యమైనవిగాని అదృశ్యమైనవి గాని అవి సింహాసనములైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయన యందు సృష్టింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను" (కొల1:16). సృజించినవాడు కంట్రోలు చేయగలడు. ఆయన అట్లు చేయుట సహజము.

దేవుని శక్తియొక్క రుజువులలో మరొక గొప్ప రుజువు యేసు క్రీస్తు యొక్క పునరుత్థానములో యున్నది. పౌలు వ్రాసిన పత్రికలను చదువువారు ఉన్నతమైన జ్ఞానము కలిగియుండునట్లు ప్రార్థించాడు. "ఆయన మిమ్మును పిలిచిన పిలుపువలననైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో ఆయన క్రీస్తు నందు వినియోగిపరచిన బలాతిశయమును బట్టి విశ్వసించు మన యందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో మీరు తెలిసికొనవలెనని ... నేను నా ప్రార్థనల యందు మిమ్మును గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను" అని అతడు చెప్పాడు (ఎఫెసీ 1 : 19, 20). దేవుడెంత శక్తిమంతుడో తెలిసికొనాలంటే, పునరుత్థానమును వీక్షించుము! అదొక కల కాదు, ఊహ కాదు కల్పన కాదు గాని విపులంగా యున్న వాస్తవము. దేవుడు యేసును మృతులలో నుండి లేపాడు! మనము మరమనుషులను, యాంత్రిక మనుష్యులను నిర్మించవచ్చు, గాని మృతులను దేవుడు మాత్రమే లేపగలడు. అది సర్వశక్తుడైన దేవునియొక్క ఆశ్చర్యకరమైన గంభీరమైన శక్తి యొక్క నిర్ధారణయే.

## సర్వ శక్తిని పరిమితము చేయుట

దేవుని సర్వశక్తిని గూర్చి కొన్ని వాస్తవాలను కూడ మనము ఎరిగి యుండాలి. దేవుడు సర్వాధికారి యనేది సత్యం. "దేవునికి అసాధ్యమైనది ఏదైనా కలదా? అనే ప్రశ్నకు జవాబిచ్చుటకు

నాకేమియు కష్టము కాదు (ఆది 18 : 14). "నీవు సమస్త క్రియలను చేయగలవని" యోబు చెప్పిన మాటతో సంపూర్ణముగా నేను ఏకీభవించుచున్నాను (యోబు 42 : 2). "దేవునికి సమస్తమును సాధ్యమే" యని యేసు చెప్పిన మాటను నేను హర్షించుచున్నాను (మార్కు 10 : 27). అదే సర్వశక్తి! నేను ఊహించగలిగిన దానికంటె అత్యున్నతమైన శక్తిగల దేవుని నేనారాధించుచున్నాను. ఎంత ఆశ్చర్యకరమైన సత్యమో! ఆ సత్యముతో మిళితమై యున్న భద్రత, క్షేమము ఎంత గొప్పదో!

[సశేషం

---

Regd. No. H/KD—45/KD.H.O.

*From*
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

**No.**

**To**

..........................................................

..........................................................

..........................................................

..........................................................